తెలంగాణ
# ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక



హైదరాబాద్ ఆదివారం 10 - 05 - 2026 ఎడిటర్ : యాదగిరి అవిశెట్టి పేజీలు : 4




# గ్రంథాలయ ప్రాముఖ్యతపై అవగాహన పెంచాలి

## రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ లక్ష్మీనర్సింహారెడ్డి

**ప్రజావారధి/మోత్కూరు**

గ్రంథాలయ ప్రాముఖ్యతపై నేటి విద్యార్థులకు, యువతకు అవగాహన పెంచాలని రెడ్‌క్రాస్ జిల్లా చైర్మన్ డాక్టర్ జి.లక్ష్మీనర్సింహారెడ్డి అన్నారు. మోత్కూరుశాఖా గ్రంథాలయంలో శనివారం చైర్మన్ కోమటి మత్స్యగిరి అధ్యక్షతన పాలకవర్గం తొలి సమావేశం నిర్వహించారు. సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ గ్రంథాలయం ద్వారా విజ్ఞానం పొందడంతో పాటు సమాజంపై అవగాహన పెంచుకోవడానికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. గ్రంథాలయానికి పాఠకుల సంఖ్య పెంచేందుకు నూతన సభ్యత్వాల నమోదు చేపట్టాలన్నారు. గ్రంథాలయ అభ్యున్నతి కోసం ప్రతి ఒక్కరూ చేయూతనివ్వాలని, స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్ సహకారంతో గ్రంథాలయాన్ని మరింతగా అభివృద్ధి చేస్తామన్నారు. గ్రంథాలయ చైర్మన్ కోమటి మత్స్యగిరి మాట్లాడుతూ జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎండి.అవైస్‌ఉర్ రహమాన్ చిస్తీ సహకారంతో గ్రంథాలయంలో పోటీ పరీక్షల స్టడీ మెటీరియల్ అందుబాటులోకి తెస్తామన్నారు. వేసవి సెలవుల్లో తల్లిదండ్రులు తమ పిల్లల్ని గ్రంథాలయంలో గడిపేలా శ్రద్ధ తీసుకోవాలని కోరారు. త్వరలో పాఠశాల విద్యార్థుల కోసం ప్రారంభం కానున్న గ్రంథాలయంలో ఒక రోజు కార్యక్రమంలో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజేతలుగా నిలవాలని కోరారు. అనంతరం నూతన పాలకవర్గ సభ్యులు వైస్ చైర్మన్ పోచం భిక్షపతి, కార్యదర్శి జంగ నాగయ్య, కోశాధికారి కప్పె యాకేష్, సహాయ కార్యదర్శి సాదుల యాదగిరిస్వామి, ప్రచార కార్యదర్శి పోలోజు శేఖరాచారి, డైరెక్టర్లు ప్రశాంత్ రెడ్డి, ఎండి.రఫీ, రేణుకుంట్ల ప్రణతి, చేపూరి భిక్షపతి, గుగ్గిళ్ల రాజులను ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో మోత్కూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బొల్లెపల్లి వెంకటయ్య, జర్నలిస్టులు కాయితాల నర్సిరెడ్డి, ఎస్ఎన్.చారి, హైస్కూల్ హెచ్ఎం దేవినేని అరవిందరాయుడు, బయ్యని రాజు, మోత్కూరి బ్రహ్మచారి, కారుపోతుల శ్రీనివాస్, లెంకల వేణు, లైబ్రరీ ఇంచార్జి చిలకమర్రి బాబుచారి తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక


## దళితబంధు ఇప్పించాలని..

# ఎమ్మెల్యేను అడగటం తప్పా..?

### దళితబంధు లబ్ధిదారులు



- లబ్ధిదారుల్లో కాంగ్రెస్ కార్యకర్తలు కూడా ఉన్నారు కదా
- దళితబంధు ఇవ్వకుండా 254 మంది కుటుంబాలను ఇబ్బంది పెడుతున్నారు
- ఎమ్మెల్యే సామేల్ చెంచాలు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలి


ప్రజావారధి/మోత్కూరు

దళితబంధు పథకంలో మంజూరైన లబ్ధిదారులు రెండున్నరేండ్లుగా దళితబంధు రాక ఉపాధి కోల్పోతున్నామని, దళితబంధు ఇప్పించేలా చర్యలు తీసుకోవాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్‌ను కలిసి కోరామని, ఎమ్మెల్యేను అడగడం కూడా తప్పా అని దళితబంధు లబ్ధిదారులు అన్నారు. శనివారం మోత్కూరులో వారు విలేకరులతో మాట్లాడుతూ దళితబంధు ఇప్పించాలని ఎమ్మెల్యేను అడగడం తప్పుట్టుగా ఎమ్మెల్యే సామేల్ చెంచాలు నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నారని, నోరు అదుపులో పెట్టుకోవాలని హెచ్చరించారు. గత ప్రభుత్వంలో రెండో విడత దళితబంధు పథకంలో మోత్కూరు, అడ్డగూడూరు మండలాలకు చెందిన 254 మంది లబ్ధిదారులకు రూ.3 లక్షల చొప్పున ఖాతాల్లో జమ చేశారని, ఎన్నికల కోడ్ రావడంతో ఆ నిధులు గ్రౌండింగ్ చేయకుండా ఫ్రీజింగ్‌లో పెట్టారని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ కూడా నిధులు విడుదల చేయాలని కలెక్టర్లకు ఆదేశాలిచ్చారని, రాష్ట్రంలో అంతటా ఇచ్చి యాదాద్రి జిల్లాలోని మోత్కూరు, అడ్డగూడూరు మండలాల లబ్ధిదారులకు మాత్రం ఇవ్వకుండా ఖాతాలపై ఫ్రీజింగ్ పెట్టారని తెలిపారు. కలెక్టర్లను, ఎస్సీ కార్పొరేషన్ అధికారులను కూడా కలిసి విన్నవించామని, తమ ఉపాధికి సహకరించాలని దళిత ఎమ్మెల్యే అయిన సామేల్‌కు మా బాధలు చెప్పుకున్నామన్నారు. రూ.3 లక్షలతో పాటు మరో 7 లక్షలు ఇచ్చి దళిత కుటుంబాలను ఆదుకోవాలని, కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఎన్నికల్లో దళితబంధు పథకంలో రూ.12 లక్షలు ఇస్తామని హామీ ఇచ్చిందని, ఆ హామీని కూడా నిలబెట్టుకోవాలని కోరారు. దళితబంధు లబ్ధిదారుల్లో కాంగ్రెస్ కార్యకర్తలు కూడా ఉన్నారని, కొందరు కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యేను కలిసి దళితబంధు ఇస్తారా.. ఇవ్వరా అని నిలదీస్తారా అంటూ కుక్కలు అని నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నారని, దళితులను కుక్కలు అన్న అసభ్య పదజాలంతో దూషించిన ఎమ్మెల్యే సామేల్ చెంచాగాళ్లు దళితులకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. దళితులపై ప్రేమ రూ.10 లక్షలు మంజూరు చేయించాలన్నారు. దళిత యువతకు ఉపాధి కలగకుండా దళితబంధును ఎవరు అడ్డుకుంటున్నారో అందరికీ తెలుసునని, దళితబంధుతో ఎలాంటి సంబంధం లేదని ఎమ్మెల్యే సామేల్‌తో బహిరంగ ప్రకటన చేయించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో దళితబంధు లబ్ధిదారులు కూరెళ్ల రమేష్, చెడిపెల్లి రఘుపతి, బందెల శ్రీను, వెంకన్న, దాసరి నరేష్, కూరెళ్ల బాషా తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే సామేల్ పెళ్లిరోజు సందర్భంగా..
# ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ పంపిణీ

ప్రజావారధి/మోత్కూరు
తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్-యాదమ్మల పెళ్లిరోజు సందర్భంగా శనివారం మోత్కూరు మండలం పాటిమట్ల గ్రామంలో కాంగ్రెస్ మోత్కూరు మండల ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే సామేల్ దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు చెప్పారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి పనిచేస్తున్న ఎమ్మెల్యే సామేల్ ఆయురారోగ్యాలతో జీవించాలని, సంక్షేమ పథకాలతో పాటు నియోజకవర్గాన్ని మరింతగా అభివృద్ధి పథంలో నడిపించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు చిరుమర్తి యాదయ్య, వార్డ్ మెంబెర్ మర్రి గణేష్, రాచకొండ ఇందూజ, మర్రి పరమేష్, సోషల్ మీడియా ఇంచార్జ్ కురిమేటి సాయి, చిప్పలపల్లి మహేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎల్లు ఎల్లారెడ్డి, కురిమేటి ఎల్లయ్య, బండ భిక్షంరెడ్డి, ఇటికాల ఎల్లమ్మ, సిరిపురం యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే సామేల్‌కు పెళ్లిరోజు శుభాకాంక్షలు

తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్-యాదమ్మల పెళ్లిరోజు సందర్భంగా మోత్కూరు మున్సిపల్ చైర్మన్ గడ్డం స్వప్నసోమనర్సయ్య శనివారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువ కప్పి పుష్పగుచ్ఛం అందజేసి పెళ్లిరోజు శుభాకాంక్షలు చెప్పారు. ఎమ్మెల్యే సామేల్ ఆయురారోగ్యాలతో ఉండాలని, ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పాటు నియోజకవర్గాన్ని మరింతగా అభివృద్ధి పథంలో నడిపించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బద్దం నాగార్జునరెడ్డి, ఎడ్ల శ్రీను, ఎండి.జావేద్, నరేష్, నాగులు, లక్ష్మయ్య, జిట్ట రాములు, కందుకూరి మురళి, రమేష్, నర్సింహ తదితరులు పాల్గొన్నారు. -ప్రజావారధి/మోత్కూరు

తెలంగాణ ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక

10 - 05 - 2026



## తక్కళ్లపహాడ్‌లో పశుపతినాథ్‌స్వామి ఆలయ నిర్మాణానికి భూమిపూజ

ప్రజావారధి/శాలిగౌరారం

శాలిగౌరారం మండలం తక్కళ్లపహాడ్ గ్రామంలో శనివారం శ్రీ పశుపతినాథ్ స్వామి ఆలయ నిర్మాణానికి భూమిపూజ ఘనంగా నిర్వహించారు. ఆధ్యాత్మిక కేంద్రంగా పశు పతినాథ్, దుర్గాభవాని, గణపతి, సుబ్రహ్మణ్యస్వామి ఆలయాల నిర్మాణ పనులను ప్రారంభించారు. భక్తిశ్రద్ధలతో జరిగిన ఈ కార్యక్రమంలో సర్పంచ్ కట్టగూరి సురేందర్ రెడ్డి-అనూష దంపతులు, ఉపసర్పంచ్ బీమనపల్లి చంద్రయ్య, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. రాబోయే తరాలకు భక్తి మార్గాన్ని అందించేలా ఈ ఆలయాలను నిర్మిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నూక కిరణ్ కుమార్ యాదవ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కందాల సమరం రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పాదూరి శంకర్ రెడ్డి, శాలిగౌరారం, కొత్తపల్లి సర్పంచులు గుజిలాల్ శేఖర్ బాబు, సంకటి లింగయ్య, తక్కళ్లపహాడ్ గ్రామ మాజీ సర్పంచులు గోదల నరేందర్ రెడ్డి, తీరుపారి సైదమ్మ-మల్లయ్య, గ్రామశాఖ అధ్యక్షుడు చెరుకు జానయ్య, మండల నాయకులు కట్టగూరి మహేందర్ రెడ్డి, షేక్ ఇంతియాజ్ అహ్మద్, చింత ధనుంజయ్, వేముల గోపినాథ్, లొడంగి మహేష్, ఎర్ర రాజశేఖర్, కోక సాయికుమార్, కత్తుల ఆంజనేయులు, గుండ్లపెల్లి సైదులు, నరిగె ఆంజనేయులు, ఐతగోని శ్రవణ్ కుమార్, సంకటి శ్రీను, గ్రామ పంచాయితీ కార్యదర్శి సిద్దేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

